ఎన్నికల నియమావళి పాటించాలి

తనిఖీల్లో పాల్గొన్న కుల్సుంపుర ఏసీపీ జావిద్, టప్పాచబుత్రా ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్

కార్వాన్, అక్టోబర్ 27: ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందును నిబంధనలు పాటించాలని ఆసిఫ్‌నగర్ డివిజన్ ఏసీపీ ఎంఏ. జావిద్ పేర్కొన్నారు. వాహనాల తనిఖీల్లో భాగంగా గుడిమల్కాపూర్, టప్పాచబుత్రా పీఎస్ పరిధిలోని పలు ప్రధాన రోడ్డులో శుక్రవారం వాహనాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో కుల్సుంపుర డివిజన్ ఏసీపీ జావిద్‌తో పాటు టప్పాచబుత్రా ఇన్‌స్పెక్టర్ సీహెచ్. శ్రీనివాస్ పాల్గొన్నారు. కార్లు, ద్విచక్రవాహనాలను ఎస్సైలు అంబేద్కర్, ఆదిల్ సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. ఏసీపీ మాట్లాడుతూ.. ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన ఎన్నికల కమిషన్ ఎన్నికల నియమావళి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్)ని అమలు చేస్తున్నదని అన్నారు. ఈ నేపథ్యంలో ఆయా పోలీస్ స్టేషన్‌ల పరిధిలోని పోలీసులతో పాటు ఫ్లయింగ్ స్క్వాడ్ రోడ్ల పై వాహనాలను తనిఖీ చేస్తున్నారు. ప్రజలు తమ వెంట రూ.50 వేల కంటే ఎక్కువ తీసుకెళుతున్నట్లయితే అందుకు సాక్ష్యాలు చూపితే వదిలేస్తామన్నారు. ఒక వేళ సాక్ష్యాలు లేకపోతే ఐటీ శాఖకు అప్పగిస్తామని సంబంధిత వ్యక్తులు రుజువులు చూపి ఐటీ శాఖ నుంచి వారికి సంబంధించిన నగదు గానీ, బంగారం గాని తీసుకెళ్లవచ్చన్నారు.

ఉచిత వైద్య శిబిరం

సైదాబాద్ శంకేశ్వరబజార్ చౌరస్తాలోని మసీద్ – ఏ – హనఫియాలో శుక్రవారం కేర్ దవాఖాన వైద్యులు డాక్టర్ తన్వీర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శుక్రవారం ప్రార్థనలకు వచ్చే వారికి, ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారందరికీ ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులను అందజేశారు. కార్యక్రమంలో మసీద్ కమిటీ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, ప్రధాన కార్యదర్శి ఫైసల్, కోశాధికారి అయాజ్, కమిటీ సభ్యులు నవాబ్, అర్షద్, అన్వర్ పాల్గొన్నారు. - **సైదాబాద్, అక్టోబర్ 27**

ఆధునిక ఆవిష్కరణలను తెలుసుకోవాలి

సరోజినిదేవి కంటి దవాఖానలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న డీఎంఈ రమేశ్ రెడ్డి, ఉస్మానియా మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ శశికళ , సరోజిని దేవి కంటి దవాఖాన సూపరింటెండెంట్ రాజలింగం

మెహిదీపట్నం, అక్టోబర్ 27 : వైద్య విధానంలో వస్తున్న ఆధునిక ఆవిష్కరణలను అందరూ తెలుసుకోవాలని హైదరాబాద్ డీఎంఈ డాక్టర్ రమేశ్ రెడ్డి అన్నారు. శుక్రవారం మెహిదీపట్నం సరోజినిదేవి కంటి దవాఖానలో జరిగిన కంటి న్యూస్ మెడికల్ ఎడ్యుకేషన్ కార్యక్రమానికి డీఎంఈ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా డీఎంఈ మాట్లాడుతూ.. వైద్య విధానంలో ప్రస్తుతం అత్యధునిక శాస్త్రీయ విధానాలు అవలంభిస్తున్నారని, కంటి విషయంలో అప్రమత్తత, అవగాహన అవసరమన్నారు. నేటి ఆవిష్కరణలను తెలుసుకోవాల్సిన అవసరం ఉందని, వాటిని అమలుకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఉస్మానియా మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ శశికళ, సరోజినిదేవి కంటి దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ రాజలింగం, ఆర్ఎంఓలు డాక్టర్ నజాఫీ బేగం, డాక్టర్ విమల పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు..

రానున్న ఎన్నికల్లో శాంతి భద్రతల పరిరక్షణకు చర్యలు తీసుకుంటున్నామని హైదరాబాద్ సిటీ కమిషనర్ సందీప్ శాండిల్య పేర్కొన్నారు. శుక్రవారం సౌత్ వెస్ట్ జోన్ కార్యాలయాన్ని సందర్శించి పోలీస్ అధికారులకు దిశా నిర్దేశనం చేశారు. ఈ సమావేశంలో డీసీపీ బాలస్వామి, అదనపు డీసీపీ అశ్వాక్ అహ్మద్, ఏసీపీలు వెంకట్ రెడ్డి, రాజా వెంకట్ రెడ్డి, జావిద్, సయ్యద్ ఫయాజ్ పాల్గొన్నారు. - **మెహిదీపట్నం, అక్టోబర్ 27**

భారీ ఊరేగింపుతో నిమజ్జనానికి..

నవరాత్రులు పాత మలక్‌పేట డివిజన్ ప్రజల విశేష పూజలందుకున్న పోచమ్మ ఆలయంలోని దుర్గామాతను పూజల అనంతరం భారీ ఊరేగింపుతో నిమజ్జనానికి తరలించారు. శుక్రవారం అమ్మవారికి కుంకుమ పూజ, చండీ, గణపతి హోమాలు నిర్వహించారు అన్నదాన కార్యక్రమం అనంతరం పోచమ్మ ఆలయం నుంచి ప్రారంభమైన ఊరేగింపు మటన్ మార్కెట్, పంచశీల లైబ్రరీ, అగ్రికల్చర్ ఆఫీస్, వాటర్ ట్యాంక్, హౌసింగ్ బోర్డు కాలనీ, ఇదార్ యే మిలియా మసీదు మీదుగా కొనసాగింది. ఆలయ పతినిధి పీటీ.శంకర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిమజ్జన యాత్రలో టి.సురేశ్ కుమార్, కొమిరెల్లి రాజశేఖర్‌రెడ్డి, ముప్పిడి శ్రీనివాస్, హరీశ్ బాయ్, టి.నరేంద్ర ముదిరాజ్, టి.శ్రీధర్ ముదిరాజ్, ప్రవీణ్‌కుమార్, రాజు, అశోక్‌కుమార్, టిల్లుసింగ్, వెంకటేశ్ కుమార్ పాల్గొన్నారు. - **మలక్‌పేట, అక్టోబర్ 27**

డీఆర్సీ సెంటర్‌కు చేరిన ఈవీఎంలు

నాంపల్లి నియోజకవర్గం డీఆర్సీ సెంటర్‌ను పరిశీలిస్తున్న ఆర్ఓ లావణ్య

మెహిదీపట్నం, అక్టోబర్ 27 : అసెంబ్లీ ఎన్నికల్లో నాయకుల తలరాతలు మార్చే ఈవీఎంలను అధికారులు డీఆర్సీ సెంటర్‌కు తరలిస్తున్నారు. నాంపల్లి నియోజకవర్గానికి సంబంధించిన ఈవీఎంలు మాసాబ్‌ట్యాంక్ జేఎన్ఎఫ్‌యూ కాలేజ్‌లోని డీఆర్సీ సెంటర్‌కు గురువారం రాత్రి చేరుకున్నాయి. డీఆర్సీ సెంటర్‌లో ఎన్నికల రిటర్నింగ్ అధికారి లావణ్య పర్యవేక్షణలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు జ్యోతి, కృష్ణమూర్తి భద్రపరిచారు. ఈవీఎం మిషన్‌ల వద్ద పోలీసులు బందోబస్తును ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలో 277 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ఈవీఎం యంత్రాలు వచ్చాయని ఆర్ఓ లావణ్య తెలిపారు.శుక్రవారం ఆర్ఓ లావణ్య డీఆర్సీ సెంటర్‌ను సందర్శించారు.

ఈవీఎంలను పరిశీలిస్తున్న అధికారులు

ప్రజాసేవలో ఉండే వారిని గుర్తించాలి

ప్రజల సేవలో ఉండే వారిని ప్రజలు గుర్తించాలని నాంపల్లి ఎమ్మెల్యే జాఫర్‌హుస్సేన్ మెరాజ్ అన్నారు. శుక్రవారం మెహిదీపట్నం డివిజన్ హుమాయూన్‌నగర్‌లో నగర మాజీ మేయర్, మెహిదీపట్నం కార్పొరేటర్ మాజీద్ హుస్సేన్, నాయకులు డాక్టర్ షేక్ ఖాసీంలతో కలిసి ఎమ్మెల్యే పర్యటించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో నాంపల్లి ప్రజలు ఎంఐఎం నాయకులకు మద్దతు పలుకాలని కోరారు. - **మెహిదీపట్నం, అక్టోబర్ 27**

ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరిస్తున్నామని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యేను పలు డివిజన్ల నాయకులు, బస్తీవాసులు కలిశారు. ఈ సందర్భంగా స్థానికంగా నెలకొన్న సమస్యలు తెలిపారు. - **మెహిదీపట్నం, అక్టోబర్ 27**

వీధి దీపాలకు మరమ్మతులు

నాంపల్లి నియోజకవర్గం మల్లేపల్లి డివిజన్‌లోని పలు బస్తీల్లో శుక్రవారం జీహెచ్ఎంసీ వీధి దీపాల విభాగం సిబ్బంది మరమ్మతులు నిర్వహించారు. కొన్నిరోజులుగా అగాపుర, అఫ్జల్‌సాగర్ ప్రాంతాల్లో వీధిదీపాలు సరిగా పనిచేయడం లేదని స్థానికులు ఫిర్యాదు చేయడంతో శుక్రవారం అధికారులు చర్యలు చేపట్టారు. - **మెహిదీపట్నం, అక్టోబర్ 27**

ఆయుష్‌ను సందర్శించిన విద్యార్థులు

ఎనిమిదోవ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకొని సైదాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ మెడికల్ హెరిటేజ్‌ను శుక్రవారం సరూర్‌నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మలక్‌పేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆయుర్వేదం, ఇతర వైద్య విధానాలు, లైబ్రరీ, హర్బల్ గార్డెన్, తాళపత్ర గ్రంథాలు, కాగితపు రాత ప్రతులు, అరుదైన పుస్తకాలపై ఆయుష్ ఇన్‌చార్జి అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ జీపీ ప్రసాద్ అవగాహన కల్పించారు. అదే విధంగా ఔషధ మొక్కలు, ఆడియో, వీడియో విజువల్ గది ప్రత్యేకతలను ఆయన వారికి వివరించారు. కార్యక్రమంలో ఆయుష్ వైద్య అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. - **సైదాబాద్, అక్టోబర్ 27**

రాష్ట్రస్థాయి యోగా పోటీలకు లహరి ఎంపిక

సైదాబాద్, అక్టోబర్ 27 : ఉమ్మడి రంగారెడ్డి జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఏఫ్) ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి యోగా పోటీలల్లో శ్రీత్రివేణి పాఠశాలకు చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థిని జె.లహరి రాష్ట్రసాయి యోగా పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా శ్రీత్రివేణి పాఠశాల కరస్పాడెంట్ కె. గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. జిల్లా స్థాయిలో జరిగిన యోగా పోటీల్లో తమ పాఠశాల విద్యార్థిని ఎంపిక కావటం సంతోషంగా ఉందని, ఈనెల 30న సిద్దిపేటలో జరిగే రాష్ట్రస్థా పోటీల్లో పాల్గొని ప్రతిభను ప్రదర్శించబోతుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర పీఈటీ సంఘం అధ్యక్షులు రాఘవరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ చెన్నకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

లహరికి సర్టిఫికెట్‌ను అందజేస్తున్న రాష్ట్ర పీఈటీ సంఘం అధ్యక్షుడు రాఘవరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి